


# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

ఆదివారం | 8 | అక్టోబర్ | 2023 | పేజీలు : 7


# బిఆర్ఎస్ హయాంలో చెన్నూర్ నియోజకవర్గానికి మహర్దశ

- వేగవంతంగా మెరుగైన వైద్య సేవలు
- ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు
- చెన్నూరు అభివృద్ధిలో సుమన్ పాత్ర అభినందనీయం : మంత్రి తన్నీరు హరీష్ రావు



మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 7 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వ హయాంలో మహర్దశ వచ్చిందని, అభివృద్ధిలో సుమన్ పాత్ర అభినందనీయమని వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, రామగుండం సిపి రెమా రాజేశ్వరి, శాసనమండలి సభ్యులు దండే విఠల్ లతో కలిసి చెన్నూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నూర్ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను వేగవంతంగా మిగతా 2లో..

# ఈ.వి.ఎం గోడౌన్ తనిఖీ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2 లో

ఇండ్ల స్థలాల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని నిరసిస్తూ...

# మంత్రి గంగుల కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ఆందోళన

## అడ్డుకున్న పోలీసులు.. ప్లకార్డుల చింపివేత



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 7 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కేంద్రంలో పనిచేస్తోన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపులో అర్హులకు అన్యాయం జరుగుతోందని పేర్కొంటూ పలువురు జర్నలిస్టులు శనివారం సాయంత్రం మంత్రి గంగుల కమలాకర్ మీ సేవా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్లకార్డులతో మంత్రి కార్యాలయం వద్దకు చేరుకున్న జర్నలిస్టులను అక్కడే మోహరించిన పోలీసులు అడ్డుకున్నారు. తమ సమస్యను తెలిపేందుకు మంత్రి వద్దకు వచ్చిన తమను అడ్డుకోవడమేంటని జర్నలిస్టులు పోలీసులతో వాగ్వాదానికి దిగగా, జర్నలిస్టుల చేతుల్లోని ప్లకార్డులను పోలీసులు లాక్కుని చింపివేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో అందజేస్తోన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో అర్హులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన మిగతా 2లో..


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

**అతి త్వరలో**

**కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడనున్న**

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** కరీంనగర్ టౌన్ & ఎడ్యుకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు

**పెద్దపల్లి :** పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.

**జగిత్యాల :** జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి

**నిజామాబాద్ :** నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందిపేట్.

**ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి** జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
**కె. తిరుపతి రెడ్డి,** మేనేజర్, బ్యూరో ఇంచార్జి
**సెల్ : 83339 98076**

- Friends Digitals, KNR - 7989030654

# బిఆర్ఎస్ హయాంలో చెన్నూర్ నియోజకవర్గానికి మహర్దశ



మొదటి పేజీ తరువాయి..

అందించేందుకు వంద పడకల ఆసుపత్రిని ప్రారంభించడం జరిగింద ని, చెన్నూరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్నూర్ మున్సిపాలిటీలో 55 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, నూతనంగా నిర్మించనున్న అధునాతన ధోబి ఘాట్ పనులకు భూమి పూజ, సుమారు 15 కోట్ల రూపాయలతో నిర్మించిన సుద్దాల వంతెన ప్రారంభించి నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బాల్క సుమన్ తన వంతు పాత్ర పోషించారని, ఉద్యమకారుడిగా అదే స్ఫూర్తితో శాసనసభ్యుడిగా చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానాన్ని సాధించడం జరిగిందని అన్నారు. వేయి 658 కోట్ల రూపాయలతో చెన్నూర్ నియోజకవర్గంలో చెన్నూర్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ రెవెన్యూ డివిజన్, 2 కొత్త మండలాలు, 500 కోట్ల రూపాయలతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ, 55 కోట్ల రూపాయలతో చెన్నూర్ మున్సిపాలిటీ అభివృద్ధి లాంటి అనేక కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. చెన్నూర్ నియోజకవర్గానికి కొత్త దశ వచ్చిందని, అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందన్నా రు. తెలంగాణ ప్రభుత్వంలో మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి తాగు నీటిని అందించడం జరుగుతుందని, వివిధ నీటి ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా జిల్లాలోని ఆయకట్టు భూములకు సమృద్ధిగా సాగునీటిని అందించడం జరుగుతుందని అన్నారు. రైతులకు అండగా నిలిచి రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడి సాయాన్ని అందించడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వంలో కోతలు లేని విద్యుత్ సరఫరా జరుగుతుందని, వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతుందని అన్నారు. అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని ఆకాశానికి పెంచడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పాలనలో కరువు, కర్ఫ్యూ లేని రాష్ట్రాన్ని చూస్తున్నామని అన్నారు. ప్రాణహిత, గోదావరి నదులు ఉప్పొంగినప్పుడు తీరప్రాంతాల సమీపంలోని పంట భూములు వరద తాకిడికి గురవుతున్నాయని, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందిందని, పేదింటి ఆడపడుచు పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా పెండ్లి కానుకగా 1 లక్ష రూపాయలను అందించడం జరుగుతుందని, మహిళా సంక్షేమం దిశగా కెసిఆర్ కిట్, అమ్మ ఒడి వాహనం, ఆరోగ్య లక్ష్మి, న్యూట్రిషన్ కిట్ కార్యక్రమాలు అమలు చేస్తుందని, తెలంగాణ ప్రభుత్వంలో గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా ప్రసవాలు చేసి కేసిఆర్ కిట్లు అందించి అమ్మ ఒడి వాహనం ద్వారా ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు సమయానికి 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను 2 వేల రూపాయలకు పెంచి ఇస్తున్నామని, రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి 5 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాలలో ఎంతో ప్రగతి సాధించడం జరిగిందని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తోన్న యువరైతు సత్యంను అభినందించిన కలెక్టర్

## రైతులను క్షేత్ర సందర్శనకు తీసుకెళ్లాలని జిల్లా ఉద్యానవన అధికారికి ఆదేశం

సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 7 (మనం న్యూస్):సంప్రదాయ పంటల స్థానంలో లాభదాయక పంట డ్రాగన్ ఫ్రూట్ సాగుచేస్తూ ఇతర రైతులకు స్ఫూర్తిదా యకంగా నిలుస్తున్న ప్రోగ్రెసివ్ యువ రైతు కొడగాని సత్యంను కలెక్టర్ అనురాగ్ జయంతి అభినందించారు. ఫెంటాస్టిక్ జాబ్... గో హెడ్ అంటూ వెన్నుతట్టారు. శనివారం బోయినపల్లి మండలం రత్నం పేట గ్రామానికి కొడగాని సత్యం, కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్‌లను సమీకృత జిల్లా కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా తన వ్యవసాయ క్షేత్రంలో పండించిన డ్రాగన్ ఫ్రూట్ లను బహూకరించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట సాగు, మార్కెటింగ్ తదితర అంశాల గురించి రైతు సత్యంని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. సాంప్రదాయక పంటల స్థానంలో వాణిజ్య పంటలను సాగుచేస్తే సాగును లాభదాయకం చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతో వరిసాగు స్థానంలో 2021 డిసెంబర్‌లో డ్రాగన్ ఫ్రూట్ ను సాగు చేశానని సత్యం చెప్పారు. పంట ప్రారంభం నుంచి మొదటి పంట చేతికి వచ్చే వరకూ పెట్టుబడి 8 ఎకరాలకు 70 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. ప్రభుత్వ సహాయం హెక్టార్ సాగుకు లక్ష 30 వేల చొప్పున 2 హెక్టార్ లకు 2 లక్షల 60 వేల రూపాయలు అందాయన్నారు. పంట సాగు చేసిన ఏడాదికి శాంపిల్ ఫ్రూట్ వచ్చిందని, ఈ ఏడాది నుంచి కమర్షియల్ గా విక్రయిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, గోదావరిఖని పట్టణాలకు ఫ్రూట్లు విక్రయిస్తున్నానన్నారు.మొదట్లో కొన్ని బాలారిష్టాలు ఎదురైన ఇప్పుడు దిగుబడి బాగుందన్నారు. మూడు సంవత్సరాలలో పెట్టిన పెట్టుబడి పూర్తి మొత్తం తిరిగి వస్తుందని ఆ తర్వాత నుంచి 20 సంవత్సరాల పాటు లాభాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో కిలోపండ్ల ధర 100 నుంచి 170 వరకు హోల్ సేల్ గా తోట వద్ద విక్రయిస్తున్నట్లు తెలిపారు. డిమాండ్ కూడా బాగుందని చెప్పారు.సాగులో మెలికలు పాటిస్తే ఆశించిన దిగుబడి తో పాటు దీర్ఘకాలం సుస్థిర ఆదాయం రైతులు సొంతం చేసుకోవచ్చని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ మిగతా రైతులకు సత్యంను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో కూడా మరింత మందిని సంప్రదాయ పంటల స్థానంలో వాణిజ్య లాభదాయక పంటల వైపు తమ అనుభవాలను చెప్పి ప్రోత్సహించాలని సత్యంకు సూచించారు. జిల్లాలోని ఔత్సాహిక రైతులతో కలిసి ఉద్యానవన అధికారులు బోయినపల్లి మండలం రత్నం పేట గ్రామానికి తీసుకెళ్లి డ్రాగన్ ఫ్రూట్ పంటను సందర్శించాలన్నారు. రైతు సత్యం అనుభవాలను మిగతా రైతులకు తెలియజేయాలన్నారు. సాధ్యమైనంత మంది ఎక్కువ రైతులు సంప్రదాయ పంటల స్థానంలో సాగు చేసేలా చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, తదితరులు పాల్గొన్నారు.



### ఇండ్ల స్థలాల కేటాయింపులో అన్యాయం జరుగుతోందని నిరసిస్తూ...

# మంత్రి గంగుల కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి..

జర్నలిస్టులను పక్కనపెట్టి గతంలో ఇళ్ల స్థలాలు పొందిన జర్నలిస్టులు సైతం వారి బంధువుల పేర్లను లిస్టులో చేర్పించుకుని మంత్రిని తప్పుదోవపట్టిస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా పాత్రికేయులుగా పనిచేస్తోన్న తమకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కుట్రలు జరుగుతున్నాయని, కేవలం ఒక వర్గానికి చెందిన వారికే ప్లాట్లను కేటాయించే యత్నాలు కొనసాగిస్తున్నారన్నారు. తమ సమస్యను చెప్పుకుని న్యాయం చేయాలని మంత్రి గంగుల కమలాకర్ కార్యాలయానికి వస్తే, పోలీసులు నిరంకుశంగా వ్యవహరించారని తెలిపారు. తమ పట్ల అమర్యాదగా ప్రవర్తించి, తమ చేతుల్లోని ప్లకార్డులను లాక్కుని చించివేశారని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద జర్నలిస్టులమైన తమకు ఇండ్ల స్థలాలను అందించి న్యాయం చేయాలని, లేని పక్షంలో తమకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామని హెచ్చరించారు.

# ఈ.వి.ఎం గోడౌన్ తనిఖీ

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి,అక్టోబర్07(మనంప్రతినిధి)ఈ.వి.ఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా తహాసీల్దార్ కార్యాలయం దగ్గర గల ఈ.వి.ఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ముందుగా గోడౌన్ సీల్‌ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో ఈ.వి.ఎం, వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవ్వరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు, సెక్యూరిటీ గార్డుకు సూచించారు. ఈసందర్భంగా సీసీ కెమెరా గదిలోకి వెళ్లి కెమరాల పనితీరును పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బండి ప్రకాష్, పెద్దపల్లి తహాశీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్, టెక్నికల్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం



కరీంనగర్, అక్టోబర్ 7 (మనం న్యూస్): బిజెపి అధికార ట్విట్టర్ ఖాతాలో రాహుల్ గాంధీ ఫోటోను రావణాసురునిగా మార్ఫింగ్ చేసి పెట్టడాన్ని నిరసిస్తూ శనివారం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబ సభ్యుడిగా,రెండు పర్యాయాలు ప్రధాని అయ్యే అవకాశం వచ్చినా సున్నితంగా తిరస్కరించి భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలను ఏకం చేసి ప్రజా సమస్యలు తెలుసుకున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. అటువంటి మచ్చ లేని నాయకుణ్ణి రావణాసురుడు గా మార్ఫింగ్ చేసి పెట్టడం బిజెపి నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. ఇటువంటి చీప్ ట్రిక్స్ వల్ల రాహుల్ గాంధీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను తగ్గించలేరని నరేందర్ రెడ్డి అన్నారు. వెంటనే రాహుల్ గాంధీకి క్షమాపణ చెప్పకపోతే మోడీని ప్రజల పై భారం మోస్తున్న రాక్షసుడిగా చిత్రీకరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్, కొత్త జైపాల్ రెడ్డి,రేగులపాటి రమ్యారావు,శ్రవణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,సయ్యద్ అఖిల్,గడ్డం విలాస్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,కుర్ర పోచయ్య,షబానా మహమ్మద్,ఊరడి లత,షేక్ షెహెన్ష,లాయక్,అనిల్ కుమార్,మహాలక్ష్మి ,ఖంరోద్దీన్,మహమ్మద్ భారీ,సుంకరి గణపతి,ఖలీల్,నదీమ్,యోనా

# పివి హుజురాబాద్ జిల్లా ఏర్పాటు కోసం
# భారీ ర్యాలీ, మానవహారం

### హనుమకొండ జిల్లా సభలో కెసిఆర్ జిల్లాను ప్రకటించాలి

### పివి హుజురాబాద్ జిల్లా సాధన సమితి

హుజురాబాద్ రూరల్, అక్టోబర్ 7 (మనం న్యూస్): పివి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పివి జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం సకలజనుల ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ కూడలిలో పార్టీలకతీతంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, పివి జిల్లా సాధన కమిటీ జేఏసీ నాయకుడు వర్దినేని రవీందర్ రావులు మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికీ పివి జిల్లా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. పివి జిల్లా ఏర్పాటు చేయడంతో ఇక్కడ ప్రజలందరికీ






అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, ఉద్యోగ వ్యాపార అవకాశాలు మెరుగుపడతాయన్నారు. హనుమకొండలో నిర్వహించనున్న సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పివి జిల్లా ఏర్పాటును ప్రకటించాలని డిమాండ్ చేశారు. పివి జిల్లా ఏర్పాటు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు. దానికి అనుగుణంగా వెంటనే జిల్లా ప్రకటన చేయాలన్నారు. జిల్లా ఏర్పాటు విషయంలో ఇంకా జాప్యం చేస్తే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలోనే జిల్లా ఏర్పాటు జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పివి జిల్లా సాధన కమిటీ నాయకులతోపాటు చేసిన నాయకులు ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, వెంకటరాజు, ముజాహిద్ హుస్సేన్, చింత శ్రీనివాస్, ముక్కెర రాజు, సదానందం, బాక సతీష్, వెంకట్ రాజం, హనుమంత్ గౌడ్, ఆలేటి రవీందర్, వెంకట ప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్, తాళ్లపల్లి రమేష్ బిఎస్పి నాయకులు సదానందం, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్, సివిల్ పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

### ఎస్పీ అఖిలేష్ మహాజన్



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 7 (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎక్సైజ్, సివిల్ పోలీసులు సమన్వయంతో పని చేయాలని ఎక్సైజ్ సిఐ ఎంపిఆర్. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు, రవాణా, సేవించే ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన బెల్లం, పటిక అమ్మేవారిని ముందే గుర్తించి సంబంధిత తహసీల్దార్ల ముందు బైండోవర్లు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చేవారిపై కఠినంగా వ్యవరించాలని ఆదేశించారు. గంజాయి, మత్తు పదార్థాల సేవించే వారితో పాటు అక్రమ వ్యాపారం చేసేవారిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐలు గులామ్ ముస్తఫా, గుండేటి రాము, మరాఠీ పోష్, రాజచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి బదిలీ



మెట్ పల్లి, అక్టోబర్ 7 (మనం న్యూస్): పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయ కార్యదర్శి రమణ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శనివారం జరిగిన కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి రమణను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి, రైతులకు, వ్యాపారస్తులు, హమాలీ కార్మికులకు రమణ ఎనలేని సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్తలు పురుషోత్తం, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్ధతుగా సంఘీభావ ర్యాలీ



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 7 (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు మద్దతుగా సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అంచార్జి ఆవునూరి దయాకర్‌రావు ఆధ్వర్యంలో శనివారం సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత విగ్రహం నుండి గాంధీ విగ్రహం మీదుగా అంబెడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, జగన్‌కు మంచి బుద్ధిని కలిగించి, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కసులు ఎత్తివేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్, వేములవాడ ఇంఛార్జి పులి రాంబాబు గౌడ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి, నాయకులు శ్యాగ ప్రశాంత్,జంగం అంజయ్య, మచ్చ ఆంజనేయులు,కడారి రాంరెడ్డి, నారాయణ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

### ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ

గోదావరిఖని, అక్టోబర్ 7 (మనం న్యూస్): హైదరాబాద్ వేదికగా జరిగే ముదిరాజుల ఆత్మగౌరవ సభకు రామగుండం నియోజకవర్గంలోని ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొని, విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడుగు కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజు ఎదుగుదలను చూసి ఓర్వలేని పాలకుల అహంకార ధోరణిని కూకటి వేళ్లతో పెకిలిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించిన ముదిరాజులపై రాష్ట్ర ప్రభుత్వం అవమానాలు, అణచివేతలకు గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా కుట్రలు చేస్తున్న గడీల పాలనకు సమాధి కట్టే రోజులు దగ్గర పడ్డాయని, రాజకీయంగా, మానసికంగా ముదిరాజుల మనో నిబ్బరంపై దాడులు చేస్తున్న రాజకీయ అహంకార వ్యక్తులకు త్వరలోనే మా బలం, మా ఉనికి చూపెడతామన్నారు. ఇకనైనా మేల్కొండి అణిచివేతల విముక్తికై నడుం బిగించాలని, ముదిరాజుల ఆత్మగౌరవ మహాసభ




విజయవంతం చేసి,యతిరాజు వంశ వారసులుగా నిలబడి తలబడుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తూడి రాజయ్య, గుర్రం సురేష్, పిట్టల హనుమాన్లు,బొజ్జ శ్రీనివాస్,బర్ల మల్లయ్య,పిట్టల ఇస్తారి,కలవైన శ్రీనివాస్, పిట్టల కొమురయ్య,రావుల స్వరాజ్,పిడుగు సిద్ధార్థ,మబ్బు శివ,బర్ల కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

పెద్దపల్లి, అక్టోబర్ 07(మనం ప్రతినిధి): వాసవి క్లబ్ కేసీజీఎఫ్ కపుల్స్ పెద్దపల్లి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని జెపీహెచ్ఎస్ బాలుర హైస్కూల్లో శనివారం విద్యార్థినీ, విద్యార్థులకు 60నోట్ బుక్స్ మరియు పెన్నులు, ఎంఈవో సురేందర్ కుమార్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వాసవి క్లబ్ మెంబర్స్ ఐపీసీ అల్లెంకి శ్రీనివాస్, జడ్సీ కజ్జపు భగవాన్, ప్రెసిడెంట్ వంగల రవీందర్, కార్యదర్శి ముత్యాల శ్రీధర్, కోశాధికారి రేణికుంట భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# వాగేశ్వరిలో బాడీ బిల్డింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలు

## పోటీలకు ప్రారంభించిన సిపి సుబ్బారాయుడు

తిమ్మాపూర్, అక్టోబర్ 7 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బాడీ బిల్డింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య




అతిథిగా హాజరైన సిపి ఎల్.సుబ్బారాయుడు పోటీలను ప్రారం భించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో మానసిక, శారీరక ధృడత్వానికి ఉపయోగపడతాయని, పోటీలపై కూడా అవగాహన కలుగుతుంద న్నారు. విద్యార్థులు మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణించవచ్చని పేర్కొన్నారు.




అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ట్రోఫీతో పాటు, జిమ్ బ్యాగులు, టీషర్టులతో పాటు నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వి. వినోద్, సి.హెచ్. ప్రకాశరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ప్రోగ్రామ్ చైర్మన్ డాక్టర్ గులాబ్ సింగ్ చౌహాన్, కరీంనగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ, కళాశాల పి.డి.ఎస్. దామోదర్, తెలంగాణ బాడీ బిల్డింగ్ ఫిట్నెస్ అసోసియేషన్ అధ్యక్షులు బెన్నీ ఫ్రాన్సిస్, జనరల్ సెక్రెటరీ ఎం.ఏ సలీం, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన బాడీ బిల్డింగ్ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన కేంద్రబృందం


వీణవంక-అక్టోబర్07(మనం న్యూస్) : కరీంనగర్ జిల్లాలో 97హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాలు ఉండగా ఇందులో భాగంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా జాతీయ నాణ్యత ప్రమాణాల సూచిక బృందం వారు శనివారం మండలంలోని కొండపాక గ్రామంలోని హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాన్ని (ఎన్‌క్యూఏఎస్ )సర్టిఫికేషన్ కొరకు ,రాష్ట్రస్థాయి అధికారులు సూచించిన మేరకు నాణ్యతాప్రమాణాలు లెక్కించుటకు కేంద్రబృందం తనిఖీ చేయడం జరిగింది. ఇందులో ఆరోగ్య కార్యక్రమాలను రికార్డులను ,జనారోగ్యసమితి సమావేశాలను సీజనల్ వ్యాధుల రికార్డులను ,హెల్త్‌వెల్‌నెస్ కేంద్రాల పరిశుభ్రతను,ఆన్‌లైన్ డాటాను పరిశీలించడం జరిగింది. అభివృద్ధిలో వంద మార్కులకు గాను 70పై మార్కులు సాధించినట్లయితే జాతీయస్థాయి ప్రశంసపత్రం ,ఒకలక్ష ఇరువైఏనిమిదివేల రూపాయలు అందించడం జరుగుతుందని ,ఇందులో 25శాతం ఆరోగ్యసిబ్బందికి,75శాతం కేంద్రం అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందని మేజర్ జనరల్ డాక్టర్ జయప్రకాశ్‌ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అతి ఇంద్ర ఉపాధ్యాయ,జిల్లా వైద్య అధికారి డాక్టర్ లలితాదేవి, గ్రామ సర్పంచ్ ఆవాల అరుంధతి, ఉపసర్పంచ్ రామగుండం రాజ్‌కుమార్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా॥ చందు, మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యా.



దికారి డా॥ వరుణ, హెల్త్‌వెల్‌నెస్ కేంద్రం వైద్యాధికారి డా॥ వివేకానంద రెడ్డి, డిపిఓ తులసి, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సాగర్ ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ అవినీతిపై బగ్గుమన్న బొంతుపల్లి గ్రామస్తులు

వీణవంక-అక్టోబర్07(మనం న్యూస్): మండలంలోని బొంతుపల్లి గ్రామపంచాయతీ లో జరిగిన అవినీతిపై గ్రామ పంచాయతి కార్యదర్శి ,సహాయపౌరసమాచార అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న అనితకు శనివారం 15మంది గ్రామ పౌరులు సమాచార హక్కు చట్టం-2005 క్రింద అవినీతిపై సమాచారం కోరుతూ దరఖాస్తు అందజేశారు. గ్రామపం చాయతీలో గతంలో విధులు నిర్వహించిన పోలు శివరాజును అవినీతి ఆరోపణలపై విధులనుండి తొలగించగా అట్టి శివరాజుకు విధులు నిర్వహించని సమయంలో సైతం జీ తం ఇవ్వాల్సిందిగా వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్ తీర్మానించారు. ఈ తీర్మాణంపై మరిన్ని వివరాలు అడుగగా వారు బుకాయిస్తుండడంతో గ్రామానికి చెందిన



చదువు శంకర్‌రెడ్డి, చదువు జితేందర్‌రెడ్డి, జున్నూతుల శ్రీనివాస్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, చదువు నారాయణరెడ్డి, మల్లేష్ ,నాగయ్య ,రాజమల్లు, కుమారస్వామి, వెంకటకుమార్, ఓదెలు ,సత్యనారాయణ కుమార్ ,సలీం, కిష్టయ్య లు సమాచారహక్కు చట్టం కింద దరఖాస్తులు సమర్పించేందుకు వెళ్లగా పంచాయతీ కార్యదర్శి అనిత తొలుత నిరాకరించిన అనంతరం దరఖాస్తులు స్వీక రించారు. ఈ సందర్భంగా దరఖాస్తు దారులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగానికి ఫోర్జరి బిల్లులు సృష్టించినవారిపైతగిన చర్యలు తీసుకొని విధుల నుండి తొలగించని పక్షంలో తామే స్వయంగా పోలీస్‌శాఖకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

వీణవంక- అక్టోబర్07 (మనం న్యూస్): మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన భారతీయజనతాపార్టీ నాయకులు నారాయణదాస్,గోపినాథ్ ,గూడెపు శివ, ఎదులాపురం రాములు శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాలా బా లకిషన్‌రావు, సర్పంచ్ పొదిలి జ్యోతి రమేష్, ఎంపీటీసీ సవిత మల్లయ్యల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి లో పని చేస్తున్న కార్యకర్తలను అణగదొక్కడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నారని, పార్టీలో నాయకత్వ లోపం వల్ల కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరామని, గ్రామాలలో జరిగే అభివృద్ధి, పార్టీ బలోపేతానికి, కౌశిక్‌రెడ్డి గెలుపు కోసం మా వంతు కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్‌యాదవ్,దండి తిరుపతి, మధుసూదన్‌రెడ్డి, జక్కు నారాయణ, హరీష్, రాము, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ చీరలు పంపిణీ


వీణవంక- అక్టోబర్ 07 (మనం న్యూస్): మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి శనివారం మహిళలకు,యువతులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఆడబిడ్డలందరికి బతుకమ్మ పండుగ కానుకగా చీరలనుఅందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తదుపరి ఇటీవల మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ భిక్షపతి, సమ్మిరెడ్డి, దూలం సమ్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అనిల్,సందీప్, వెంకటేష్, తో పాటు పలువురు మహిళలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబం నుండి కానిస్టేబుల్‌గా ఎంపిక



వీణవంక-అక్టోబర్07 (మనం న్యూస్): మండలంలోని మారుమూల గ్రామమైన హిమ్మత్‌నగర్ వాసి బొంతల వెంకటనారాయణ-కవిత దంపతుల కుమారుడు బొంతల అరుణ్‌కుమార్. ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైయ్యాడు. ఎకరం భూమితో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని, కానిస్టేబుల్ గా ఎంపిక కావడం పట్ల అరుణ్‌కుమార్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు .

## ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి



వీణవంక-అక్టోబర్07(మనం న్యూస్): హైదరాబాద్‌లోని ఫరేడ్ గ్రౌండ్‌లో నేడు జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు ముదిరాజ్ కులబాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలని మండలంలోని కిష్టంపేట గ్రామ ముదిరాజ్ సంఘ నాయకులు తీగల సంపత్ కోరారు.

## నేడు ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ



వీణవంక-అక్టోబర్ 07(మనం న్యూస్) : నేడు సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే ముదిరాజు కులస్తుల ఆత్మగౌరవ సభకు ముదిరాజు కులబాంధవులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర ముదిరాజు మహాసభ కార్యనిర్వాహణ కార్యదర్శి కొలిపాక తిరుమల్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎలుబాక గ్రామంలో ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ముదిరాజులందరూ సభకు హాజరై మనహక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమసంఘం మండల అధ్యక్షుడు మోటం వెంకటేష్, రాష్ట్ర సాంస్కృతిక కళాకారులు గోనెల సమ్మయ్య, సంపత్, బేతిగల్ గ్రామ అధ్యక్షులు చొప్పరి సారయ్య, ఎలుబాక గ్రామ మాజీ అధ్యక్షుడు పోలు అర్జున్ , కొలిపాక వెంకటేష్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న శ్రీలత



లక్షెట్టిపేట్, అక్టోబర్ 7 (మనం న్యూస్ ): వైఎస్సార్ టిపి మహిళ అధ్యక్షురాలు పెండెం శ్రీలత శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు సమక్షంలో బీ ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బీ ఆర్ ఎస్ తోనే మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్, ఇతర పార్టీ ల కంటే తమ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం హాయంలో ఎమ్మెల్యే దివాకర్ రావు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరువలేనివని శ్రీలత తెలిపారు. మహిళలకు పెద్ద పీట వేస్తున్న బీ ఆర్ ఎస్ తోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం పలువురు కార్యకర్తలు ఆమెతో పాటు బీ ఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్ సర్పంచ్ చుంచు రవి, ఎంపీటీసీ బత్తుల సత్తయ్య, నాయకులు రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ టిపి తరపున బరిలోకి దిగనున్న కంది శ్రీనివాస్



చిగురుమామిడి, అక్టోబర్ 7 (మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ తెలంగాణ పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన ఆ పార్టీ మండల అధ్యక్షుడు కంది శ్రీనివాస్ బరిలో ఉండేందుకు కార్యకర్తలతో సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాష్ట్రంలో ఏ పార్టీతో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుండగా ఆసక్తిగా ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇచ్చిన పిలుపుమేరకు కంది శ్రీనివాస్ తన కార్యకర్తలతో చర్చించి సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది. వైయస్ షర్మిల తండ్రి మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, హుస్నాబాద్ గడ్డపై వైయస్సార్ తెలంగాణ పార్టీ జెండాను ఎగురవేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గౌరవెల్లి,తోటపల్లి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారని గుర్తు చేశారు.మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలన్న రాజశేఖర్ రెడ్డి లక్ష్యాన్ని దశాబ్దాలు గడిచిన పాలకులు నిర్లక్ష్యము చేస్తూ నీళ్లు అందించకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారు.ఎవరు అధైర్య పడవద్దని రాజశేఖర్ రెడ్డి రాజ్యం వస్తుందని కంది శ్రీనివాస్ ప్రజలకు భరోసా కల్పిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వైయస్ షర్మిల చేపట్టిన ప్రతి పాదయాత్రకు కార్యకర్తలు తరలించి, పార్టీ అభివృద్ధిలో కంది శ్రీనివాస్ విశేష కృషి చేస్తున్నారు. శ్రీనివాస్ చేస్తున్న కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్ ఎమ్మెల్యే టికెట్ ను ఆది ఆదినేత్రి షర్మిల శ్రీనివాస్ కి ఇచ్చేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తుంది.

## కొలిమికుంటలో ఫ్యామిలీ హెల్త్ సర్వే



చొప్పదండి, అక్టోబర్ 7 (మనం న్యూస్): మండలంలోని కొలిమికుంట గ్రామంలో శనివారం నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాల్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ తోట కోటేశ్, ఉప సర్పంచ్ సత్తు తిరుపతిలు సర్వేను ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ సుజాత మాట్లాడుతూ ఫ్యామిలీ హెల్త్ సర్వే కార్యక్రమానికి కరీంనగర్ జిల్లాలో ఐదు గ్రామాలు ఎంపిక కాగా, అందులో మన కొలిమికుంట గ్రామం ఒక్కటని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో రెండు రోజుల పాటు కొనసాగనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు రాజేందరెడ్డి, లిస్టర్ ఉదయ్ కిరణ్, మ్యాపేర్ మారుతి, గ్రామపంచాయితీ సెక్రెటరీ ప్రవళిక, వార్డ్ సభ్యులు ఆకుల సురేష్,సత్తు తిరుపతి , సత్తు పర్షరములుకో ఆప్షన్ సభ్యులు తాల్లపల్లి గంగ,బి అర్ ఎస్ గ్రామ అద్యక్షులు మల్యాల మహేందర్, మాజీ సర్పంచ్ లు నెరుమాట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య,నాయకులు నెల్లి లక్ష్మయ్య,వడ్లురి రవి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దలింగాపూర్ పాఠశాలను సందర్శించిన డిఇవో రమేష్

ఇల్లంతకుంట, అక్టోబర్ 7 ( మనం న్యూస్): మండలంలోని పెద్ద లింగపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుని, మధ్యాహ్న భోజనానికి నమోదైన పిల్లల రిజిస్టరును పరిశీలించారు. తర్వాత బేస్ లైన్ టెస్ట్ కు సంబంధించిన మార్కులను పరిశీలించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 9వ తరగతి పరీక్ష జరుగుతున్న క్లాస్ రూమును పరిశీలించిన ఆయన పిల్లలతో పరీక్ష విధానాన్ని చర్చించి సమాధానాలు ఎలా రాశారో పరిశీలించారు. అనంతరం విద్యకు సంబంధించిన అనేక అంశాలపై సలహాలు సూచనలు అందజేసి బడిని సక్రమమైన పద్ధతిలో నడిపి మంచి రిజల్ట్ తీసుకవచ్చేలా పాఠశాలను నడపాలని ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతికి సూచించారు.

## వాట్సాప్‌లో మార్ఫింగ్ వీడియో పోస్ట్ చేసిన నలుగురిపై కేసు నమోదు




ఇల్లంతకుంట, అక్టో బర్ 7 ( మనం న్యూస్): వాట్సాప్ లో మార్ఫింగ్ వీడియో పోస్ట్ చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇల్లంతకుంట ఎస్సై దాస సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు ఇల్లంతకుంటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తూ జై తెలంగాణా, ఎమ్మెల్యే నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఇచ్చిన నినాదాలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వాట్సాప్ స్టేటస్ లో వీడియోలను పోస్ట్ చేసి తప్పుడు సంకేతాలు వెళ్లేలా చేశారని పేర్కొన్నారు. ఈ ఘటనలో తిప్పారం గ్రామానికి చెందిన దమ్మని బాబు ఇచ్చిన పిర్యాదు మేరకు ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాలకు చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసినా, ఒక్క వ్యక్తి మనోభావాలు దెబ్బతిసేలా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలు చేసినా అలాంటి వారి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుని కుటుంబానికి బాల్క ఫౌండేషన్ ఆర్థిక సహాయం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 7 (మనం న్యూస్): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డుకు చెందిన పురుషోత్తం కనకరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు బాల్క ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, కౌన్సిలర్లు బోయినపల్లి అనిల్ రావు, జాడి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు ఆత్మకూరి మహేందర్, సీనియర్ నాయకులు గోపు రాజం తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

## మున్సిపల్ చైర్ పర్సన్ సుజాత



మెట్ పల్లి టౌన్, అక్టోబర్ 7 (మనం న్యూస్): పట్టణంలోని 19, 26వ వార్డుల్లోని సూర్యోదయ హై స్కూల్ ఆవరణలో శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యానారాయణ చేతుల మీదుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోన్న బతుకమ్మ చీరల పంపిణీని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనాధి సత్యానారాయణ, రవింధర్, విజయ్ గీత, లక్ష్మి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి బీరువా అందించిన మహేష్



చొప్పదండి, అక్టోబర్ 7 (మనం న్యూస్): ప్రముఖ వ్యాపారవేత్త, పైడి మహేష్ కొలిమికుంట గ్రామ ఫస్ట్ అంగన్వాడి సెంటర్‌కు బీరువా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్, ఎంపిటిసి సభ్యులు తోట కోటేష్, ఉప సర్పంచ్ సత్తు, తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు యత్నించిన ఆశా కార్యకర్తలు



మల్లాపూర్, అక్టోబర్ 7 ( మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తోందని నిరసిస్తూ శనివారం మల్లాపూర్ మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు కలిసి ఎమ్మెల్యే కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు యత్నించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. వారి ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్నరెడ్డిలు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తోట సంతోష్ రెడ్డి,మామిడి రాజశేఖర్ రెడ్డి,గడ్డం నాగార్జున రెడ్డి, రొండ్ల రాజా రెడ్డి, ఇప్పపల్లి గణేష్, మొగిలి రాజేందర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి గంగుల

కరీంనగర్, అక్టోబర్ 7 (మనం న్యూస్):కొత్తపల్లి మండలంలోని చింతకుంటలో 8 కోట్ల రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ సునీల్ రావు, మున్సిప్ కో-ఆప్షన్ సభ్యులు అమ్జద్ అలీ, సాబీర్ పాషా, 56వ డివిజన్ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, దళిత సంఘం నేతలు సుద్దాల లక్ష్మణ్, గోస్కి శంకర్, సముద్రాల అజయ్, బోయినపల్లి చంద్రయ్య, గసికంటి కుమార్, సోమారపు సతీష్ కుమార్, వడ్లూరి శ్రీను, ఎర్రోళ్ళ ప్రశాంత్, కాసారపు కిరణ్, గడ్డం కొమురక్క, మేడి మహేష్, కామారపు శ్యామ్, తీట్ల ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి మహమూద్ అలీ దిష్టిబొమ్మ దగ్ధం

కరీంనగర్ కలెక్టరేట్, అక్టోబర్ 7 (మనం న్యూస్): గిరిజనుడైన గన్‌మెన్ బాబు నాయక్‌ను రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ చెంపపై కొట్టడాన్ని నిరసిస్తూ శనివారం గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రభుత్వ ఉద్యోగి అయిన బాబునాయక్‌ను కొట్టిన మహమూద్ అలీని తక్షణమే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి స్థాయిలో ఉండి ప్రభుత్వోద్యోగిపై దాడి జరపడం సరైంది కాదన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు స్పందించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికైన పేదింటి బిడ్డ

శంకరపట్నం, అక్టోబర్ 7 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కేశవపట్నం కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బొజ్జ బాలమ్మ , బొజ్జ ఐలయ్యల కుమారుడు అర్జున్ ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. చిన్నప్పటి నుండి పేదరికంలో పెరిగిన అర్జున్ యొక్క తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ అర్జున్ ను చదివించారు కొంత కాలం క్రితం అతని తండ్రి అనారోగ్యంతో మరణించగా కష్ట కాలంలో అతని తల్లి అర్జున్ కు తోడుగా ఉంటూ కూలి పనులు చేసుకుంటూ ముందుకు నడిపించింది.ఆర్థిక ఇబ్బందుల వల్ల అర్జున్ ఇంటి వద్దనే ఉంటూ చదువుతోపాటు ఇటు సెంట్రింగ్ కూలి పని చేసుకుంటూ పొద్దున గ్రౌండ్ లో సాధన చేసుకుంటూ సాయంత్రం సమయంలో చదువుకుంటూ పట్టుదలతో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు ,గతంలో అర్జున్ తన మొదటి ప్రయత్నంలో ఉద్యోగం చేజారిపోగా అంతటితో వెనకడుగు వేయకుండా పట్టుదలతో ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తన స్నేహితుల ప్రోత్సాహంతో సహాయ సహకారాలతో గెలుపే లక్ష్యంగా కష్టపడి చదివి తన తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు చేసుకుంటూ వారి ఆశయాలను.చిన్నప్పటినుండే పోలీస్ అవ్వాలన్నా తన 20 సంవత్సరాల కలను మూడవ ప్రయత్నంలో సహకారం చేసుకున్నాడు ,ఏది ఏమైనా అనుకున్నది సాధించడంలో పేదరికం అడ్డురాదు అని నిరూపించాడు. అర్జున్ ఉద్యోగం సాధించడం వల్ల ఎందరో యువకులకు ఆదర్శప్రాయంగా నిలిచాడు, ఈ సందర్భంగా అర్జున్ ని ప్రజా ప్రతినిధులు అధికారులు గ్రామస్తులు అభినందిస్తున్నారు.



# బతుకమ్మ ఆటతో ఆశా వర్కర్ల నిరసన



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 7 (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించాలని ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ వద్ద బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లు 13 రోజులుగా సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం వారి సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోవడం సిగ్గుచేటన్నారు. వరంగల్ జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా ఆశ వర్కర్లు తమ సమస్యలపై వినతిపత్రం అందించడానికి వెళ్తితే, సిఐటియు నాయకులను కించపరిచే విధంగా కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని ఖండించారు. మంత్రి కేటీఆర్ ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెటిఆర్ సిరిసిల్లలో గెలిచేందుకు ఆ పనికిమాలిన సంఘాలు, నాయకులే తోడ్పాటునందించిన విషయం మరిచారా..? అని రమణ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆశ వర్కర్లతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే ఎమ్మెల్యేలు , మంత్రులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నెహ్రూ నగర్ కు చెందిన శివాని పుట్టినరోజు సందర్భంగా ఆమె తల్లిదండ్రులు దాదాపు 300 మంది ఆశా వర్కర్లకు అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్ , ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మంజుల కార్యదర్శి జయశీల భారతి , కస్తూరి , శాంత , రుచిత లావణ్య , చంద్రకళ , లత తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం వర్ధంతికి పటిష్ట ఏర్పాట్లు

### కలెక్టర్ హేమంత్

కొమురం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 7 (మనం న్యూస్): 2ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం 83వ వర్ధంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని క కలెక్టర్ హేమంత్ బోర్కడే సహదేవరావు, ఉట్నూర్ ఐటీడీఏ పిఒ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. కెరమెరి మండలం జోడేఘాట్ లో కుమ్రం భీం 83వ వర్ధంతిని పురస్కరించుకొని శాసన సభ్యులు ఆత్రం సక్కు, ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి, హెలిప్యాడ్, వర్ధంతి, దర్బార్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, పీవో అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కలెక్టర్, పీవో మాట్లాడుతూ అమరజీవి కుమ్రం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 28న నిర్వహించనున్న వర్ధంతి కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వర్ధంతి ఉత్సవాన్ని అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు. జోడేఘాట్ లో శాశ్వత సభ వేదిక నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. వేడుకకు వచ్చే ప్రజలకు భోజనం, తాగునీరు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని, నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. హట్టి నుండి జోడేఘాట్ వరకు అవసరమైన బస్ లను నడపాలని ఆర్టిసి అధికారులకు ఆదేశించారు. ఐటిడిఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై శాఖల వారీగా స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గిరిజన ప్రజల సమస్యల ధరఖాస్తులను నమోదు చేసుకునేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. దర్బార్‌లో



ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు చేపట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. వర్ధంతి వేడుకలో పాల్గొనేందుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో గిరిజనులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. శాసన సభ్యులు ఆత్రం సక్కు మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కొమ్రం భీమ్ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పట్టాలు పొందిన రైతులకు రైతు బంధు అందించడం జరిగిందని అన్నారు. ఆదివాసి గ్రామాలు, తండా లలో నివాస గృహాలు, త్రాగునీరు పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వర్ధంతి ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానీయకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. అందరి సహకారం తో వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఎఎస్పీ అచ్చేశ్వర్ రావు, ఈఈ రాథోడ్ భీంరావ్, అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, రాయిసెంటర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దీపావళి బోనస్ పై కోల్ ఇండియా, జాతీయ సంఘాల మధ్య ద్వైపాక్షిక సమావేశం

మంచిర్యాల, అక్టోబర్ 7 (మనం న్యూస్ ): బొగ్గు గనికార్మికులకు ప్రతి ఏడాది చెల్లించే దీపావళి బోనస్ గా అందరి బాషగా పిలుచుకునే ప్రొడక్షన్ లింక్ రివార్డ్ స్కీమ్ బోనస్ పై ఆదివారం న్యూ ఢిల్లీలో దీపావళి బోనస్ పై జాతీయ సంఘాలతో ద్వైపాక్షిక సమావేశం కోల్ ఇండియా జనరల్ మేనేజర్ గౌతమ్ బెనర్జీ సమక్షంలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీలోని కోల్ ఇండియా కార్యాలయంలో జాతీయ సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్ యూనియన్ లకు కోల్ఇండియా యాజమాన్యం మధ్య చర్చలు జరుపనున్నారు. గత వార్షిక సంవత్సరం 2020-21 కు 86వేల405 రూపాయలు దీపావళి బోనస్ గా దేశం లోని బొగ్గు గనికార్మికులు అందుకున్నారు. గత పద కొండు సంవత్సరాల దీపావళి బోనస్ వివరాలు చూద్దాం..

| వార్షిక సంవత్సరం | దీపావళి బోనస్ ( రూ.) | తేడా (రూ.) |
|---|---|---|
| 2011-12 | 26,000 | 5,500 |
| 2012-13 | 31,500 | 8,500 |
| 2013-14 | 40,000 | 5,500 |
| 2014-15 | 48,500 | 3,000 |
| 2015-16 | 54,000 | 3,500 |
| 2016-17 | 57,000 | 3,500 |
| 2017-18 | 60,500 | 3,500 |
| 2018-19 | 64,000 | 4,500 |
| 2019-20 | 68,500 | 8,000 |
| 2020-21 | 76,500 | 9,905 |
| 2021-22 | 86,405 | ,,,? |

2022-23 లక్ష లేదా 92 వేల నుంచి 98 వేల వరకు...?



కాగా దీపావళి బోనస్ గా పేర్కొనే ప్రొడక్షన్ లింక్ రివార్డ్ స్కీమ్ బోనస్ ను కూడా ఈ పండుగకు ముందే చెల్లించనున్నట్లు ఆర్లెడీ సింగరేణి చైర్మన్, ఎండి. ఎన్.శ్రీధర్ ప్రకటించారు కూడా. దాదాపు 300 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు, సగటున ఒక్కో కార్మికుడికి గత ఏడాది చెల్లించిన దాని కన్నా ఇంకా ఎక్కువ పొందే అవకాశాలు ఉన్నాయన్నాయని తెలిపారు. దీపావళి పండుగ నవంబర్ 12 న ఉండటం తో ఈ బోనస్ ను సింగరేణి లో చెల్లించే తేదీ ఒప్పందం అయిన తర్వాత నిర్ణయించి పండుగకు పది లేదా వారం రోజుల ముందుగా ఉద్యోగులకు చెల్లించడం ఆనవాయితీ గ కొనసాగుతుండగా, కోల్ ఇండియాలో మాత్రం దసరా పండుగకు ముందు అక్కడ ఈ ప్రొడక్షన్ లింక్ రివార్డ్ స్కీమ్ బోనస్ ను ఉద్యోగులకు చెల్లించడం అక్కడ ఆనవాయితీగా కొనసాగుతోంది.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు

## - ప్రతి ఇంటికి గ్యారంటీ కార్డు చేరవేస్తాం -

## కాంగ్రెస్ పార్టీ నాయకులు



మంథని,అక్టోబర్ 07,మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభలో సోని యాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను మంథని మండలంలోని చిన్న ఓదాల,గోపాల్‌పూర్,బిట్టుపల్లి,బట్టుపల్లి,ధర్మారం గ్రామాలలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల 2500 రూ.ఐదు వందలకు గ్యాస్ సిలిండర్,ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం లభిస్తోందన్నారు.

రైతుభరోసా కింద ప్రతిఏటా రూ.15 వేలు రూ.12 వేలు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు,వరి పంటకు రూ.500 బోనస్,గృహాజ్యోతి కింద ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలం,గృహ నిర్మాణానికి ఐదులక్షలు రూ.లాంటి పథకాలను అందించనున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. యువవికాసం కింద ప్రతివిద్యార్థికి ఐదులక్షల విద్యాభరోసా కార్డు,ప్రతిమండలంలో తెలంగాణ ఇంటర్నేషల్ స్కూల్ ఏర్పాటు ద్వారా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించనున్నారు.చేయూత పింఛన్ ప్రతినెలా నాలుగువేలరూపాలు,రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ ద్వారా ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రతను కల్పించనున్నామని నాయకులు పేర్కొన్నారు. గ్రామప్రజలకు గ్యారంటీ కార్డ్స్ పంపిణీ చేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాగుల రాజయ్య, చంద్రు,రాజమల్లు,దీకొండ లక్ష్మణ్,జంజర్ల మొగిలి,గెల్లే మల్లయ్య, లింగాల హరీష్,సీనియర్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు సదస్సు



సుల్తానాబాద్,అక్టోబర్ 07,మనం న్యూస్ : సుల్తానాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని సెక్షన్ వినియోగదారులకు సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు సుల్తానాబాద్ ,కట్నపల్లి, కనుకుల,ఎలిగేడు,సుల్తానాబాద్ ఉపవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించన్నునట్లు విద్యుత్ వినయోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి వేణుగోపాల చారి ప్రకటనలో పేర్కొన్నారు. లోవోల్టేజ్ సమస్య,కాలిపోయిన ట్రాన్స్ఫర్మర్ మార్పు, సర్వీసు రద్దు తదితర సమస్యలను ఫోరం దృష్టికి తేవడం ద్వారా వెంటనే పరిష్కారం పొందవచ్చని తెలిపారు.

## సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం



రామగిరి,అక్టోబర్ 07,మనం న్యూస్ : సెంటినరీకాలనీలోని,శ్రీలంక క్వార్టర్స్ ఎస్‌టి2-1629 లో నివాసం ఉంటున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు ఐలి మధు నాన్న ఐలి ముత్తయ్య(80) మరణించగా,వారి నాన్న ఆశయం మేరకు సదాశ య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరీఫ్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరబాద్ పంపించడం జరిగింది. సమాజ హితాన్ని కోరి ఇద్దరు ఆంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు మధు శైలజలను (క్రితం తల్లి నేత్రదానం చేసినందులకు),మరియు కుటుంబ సభ్యులు సంతోష్,మనీష,అంజు,సంధ్యలకు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణరెడ్డి,సలహాదారులు రమేష్,రాజిరెడ్డి,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి,ప్రతినిధులు కొండ సమ్మయ్య, రాజయ్య,వాసు,రాజమౌళి,మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి అభినందనలు తెలిపారు ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## మినీ లెదర్ పార్క్‌ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

ఆర్మూర్, అక్టోబర్ 7 (మనం న్యూస్): ఆర్మూర్ కేంద్రంలోని మినీ లెదర్ పార్క్‌ను పిసిసి ప్రచార కమిటీ సభ్యులు కోలా వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో శంకుస్థాపన చేసిన మినీ లెదర్ పార్కు ఏర్పాటు విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంద న్నారు. లెదర్ పార్కుకు నిధులు తీసుకురావడంలో ఎంపి, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మీర్ మాజీద్, జిమ్మి రవి, అజ్జు, ఫాయిమ్, మీసాల రవి, అబ్దుల్ బారి, మెహబూబ్, శ్రీకాంత్, హబీబ్, ఉస్మాన్, పెద్ద పోశెట్టి, పాషా, ప్రసాద్, అభిమన్యు, మళ్ళిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన గీత కార్మిక సంఘ కమిటీ సభ్యులకు ఘన సన్మానం



ఎలిగేడు,అక్టోబర్ 07,మనం న్యూస్ : ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పడగా వారిని గౌడ సంఘం నాయకులు,ఏగోలపు కుమార్‌గౌడ్ నాయకులు,ఏగోలపు కుమార్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్యగౌడ్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పూరేళ్ళ మొండయ్య గౌడ్ ,సంఘం అధ్యక్షుడు పూరేళ్ళ మొండయ్యగౌడ్,చీకటి వీర స్వామిగౌడ్,రంగు రాజయ్యగౌడ్,మడ్డి శంకరయ్యగౌడ్,బుసారపు రాములు గౌడ్,బత్తిని తిరుపతిగౌడ్,చీకటి మల్లయ్యగౌడ్ ,నారగో ని సతీష్‌గౌడ్,కోట లాలయ్యగౌడ్,అధిక సంఖ్యలో గౌడ కులస్థులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ స్థాయి కబడ్డీ,బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించిన ఎస్ఓటు జిఎంలు



రామగిరి,అక్టోబర్ 07,మనం న్యూస్ : కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని,క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుంద ని ఓస్ఓటు జిఎంలు డి.బైద్య,జి.రఘుపతి అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆర్జీ-3 అండ్ ఏపీఏ ఏరియా ఆధ్వర్యంలో శనివారం రాణి రుద్రమాదేవి క్రీడా ప్రాంగణమునందు ప్రాంతీయ స్థాయి కబడ్డీ,బాల్ బ్యాడ్మింటన్ పోటీలను ఎస్ఓటు జిఎంలు డి.బైద్య,జి.రఘుపతి ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ పోటీల్లో ఆర్జీ-3 అండ్ ఏపిఏ,భూపాలపల్లి జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని,క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని,ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి కంపెనీ స్థాయికి పంపించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం కే.మారుతి,సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశం,సీనియర్ సెక్యూరిటీ అధికారి ఈ.లక్ష్మీనారాయణ,స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్ష శ్రీనివాస్,స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బూసి వెంకటేశ్వర్లు లతో పాటు సీనియర్ క్రీడాకారులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## నాగేపలల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు



రామగిరి,అక్టోబర్ 07,మనం న్యూస్ : రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ప్రధాన కూడాల్లో మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు వాడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్‌కి రామగిరి ఎస్సై కటికె రవిప్రసాద్ గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని ఉద్దేశంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పడంతో,దానిలో భాగంగా గ్రామపంచాయతీ నిధుల నుండి 50 వేల రూపాయల చెక్కులను రామగిరి పోలీసులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్టెంపల్లి అనిల్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గద్దల శంకర్,ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్‌గౌడ్,పంచాయతీ కార్యదర్శి సంతోష్,నా యకులు కొండవేన ప్రభాకర్‌యాదవ్,నిమ్మల చంటి,వావిలాల రాజు,శేఖర్,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.